ప్రభుత్వమే ప్రజలకు వైద్య సేవలు అందించాలి.
ప్రస్తుత కరోనా వ్యాప్తి, మన దేశ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని ఎన్ని రకాలుగా విస్మరించిందో కళ్లకు కట్టినట్లు చూపించింది. సామాన్య పరిస్తితులలో కూడా ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితి ఎలా ఉండేదో మనకి సుపరిచితం. ప్రైవేటు ఆసుపత్రులకు వత్తాసు పలుకుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల ని పూర్తిగా నిర్వీర్యం చేయడం వలన, బీద ప్రజలు కూడా, దగ్గర దగ్గర 80% మంది, ఆర్థిక భారంతో తలమునకలవుతున్నా ప్రభుత్వ ఆసుపత్రుల ని వదలి ప్రైవేటు డాక్టర్ల దగ్గర కే వెళుతున్నారంటే పరిస్థితులు అర్ధం చేసుకోవచ్చు. ఒకప్పటి పేరుగాంచిన పెద్ద ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలలకు అనుసంధానం గా ఉన్న వాటిల్లో కూడా సామాన్య వైద్య పరికరాలు లేక, సరైన మందులు లభించక రోగులని బయటికి పంపాల్సిన అగత్యం దిగ్భ్రాంతికరం.

పోనీ ఈ ప్రైవేటు వైద్యశాలలలో డబ్బు పిండి మాత్రము సరైన వైద్య సేవలు అందుతున్నాయా అంటే అనవసరమైన పరీక్షలు, మందులు, సర్జరీలతో రోగులను పీల్చి పిప్పి చేయడం సర్వ సాధారణమయిపోయింది. పెద్ద పెద్ద కార్పొరేట్ ఆసుపత్రులు కూడా దీనికి ఏమీ భిన్నంగా లేవని అప్పుడప్పుడు బయటకు వచ్చే కొన్ని కొన్ని రిపోర్ట్స్ చెపుతూనే ఉన్నాయి.

ప్రైవేటు ఆసుపత్రుల దురాశ, నిర్వాకం కరోనా తో ఒక్కసారి మళ్ళీ ప్రజలందరికి తెలిసింది. లాక్ డౌన్ అని ప్రభుత్వం చెప్పగానే రోగులని, కరోనా తో సంబంధం లేని రోగులని కూడా ప్రవేశించనియ్య లేదు. కరోనా రోగుల దగ్గరకు వస్తే మాత్రం బేరసారాలు సాగించి విరివిగా డబ్బులు దండు కుంటున్నారు. పేరున్న ఆసుపత్రుల లో కరోనా రోగుల నుండి 8-50 లక్షల వరకూ వసూలు చేస్తున్నారంటే పరిస్థితి, ఈ ఆసుపత్రుల దురాగతాలు మనము అర్ధం చేసుకోవచ్చు.

ఈ ప్రస్తుత కరోనా వ్యాప్తి చెందుతున్న పరిస్థితులలో కరోనా రోగస్తులెవరికైనా, కరోనా ఉందేమో అన్న అనుమానితులకైనా ప్రభుత్వ ఆసుపత్రులే దిక్కవుతున్నాయి. కరోనా తో మరణించిన వారికి అంత్యక్రియలను జరపడానికి కూడా సరైన ఎలక్ట్రిక్ స్మశానవాటికలు లేకపోవడం వల్ల ఈ ఆసుపత్రుల లో శవాలు పేరుకుని పోతున్నాయి.

ఒకరకంగా కరోనా మనకి కనువిప్పు కలిగించి నట్లే! మన దేశం స్వాతంత్ర్యము సాధించినప్పటి నుండి, దాదాపు 1990 వరకూ నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రులే క్లిష్ట పరిస్థితుల్లో మనకి అండగా నిలుస్తున్నాయి. కరోనా మనకి నేర్పిన గుణపాఠం ఏమంటే, దేశ ప్రజల ఆరోగ్యమంత సున్నితమైన, ప్రాధాన్య మైన విషయంలో ప్రైవేటు సంస్థలని ప్రభుత్వ సంస్థలకి సమంగా అనుమతించి నప్పుడు అవినీతి వేళ్ళూని ప్రభుత్వ ఆసుపత్రుల పనితనం దిగజార్చుతాయి. వైద్యం చివరికి సామాన్యులకు అందని ద్రాక్ష గా మిగిలి పోయే పరిస్థితి తలెత్తుతుంది.

మందులు తయారీ ఆరోగ్య, వైద్య శాఖలో ఒక ముఖ్యమైన భాగం. పరిశోధనలకు కావలసిన మందుల తయారీకి అనుగుణంగా తీర్చి దిద్దడం, ముఖ్యమైన మందులను సగటు మనుష్యులకి అందుబాటు ధరలలో అందించడం మీద ధ్యాస పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. BCG టీకాల విషయంలో చూస్తే, టీకాలు ప్రవేశ పెట్టినప్పటి నుండి, ఎంత ప్రభావవంతంగా పనిచేస్తున్నాయి, ఇంకా ఏమి మార్పులు చేర్పులకు అవకాశం ఉంది అన్న అంశాల మీద దృష్టి పెట్టక పోవడం వలన రోజు కు కనీసం 1400 మంది క్షయ రోగులు ప్రాణాలు కోల్పోతున్నారంటే చాలా బాధాకరం! నోటిద్వారా చిన్న పిల్లలకు ఇచ్చే
' పల్స్ పోలియో ' చుక్కలు ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి.

యని గ్రహించిన తర్వాత కూడా మార్పులకు చాలా సమయం పట్టింది! ఇంజక్షన్ ల ద్వారా ఇచ్చే పోలియో వాక్సిన్ లు, చుక్కల కంటే బాగా పనికొస్తాయని తెలిసి కూడా, ఖర్చు ఎక్కువ అవుతుందని ప్రభుత్వాలు ఈ పద్ధతినే సమర్ధించడం, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ బాధ్యత విస్మరించడమే!

ప్రభుత్వ వైద్య రంగాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు ప్రభుత్వమే వైద్య సేవలు అందించాలని మేము చేసే ప్రతిపాదనలలో ఔషధ తయారీ కూడా ఒక భాగమే. నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు సరసమైన ధరలకు గాని, ఎక్కడ అవసరమో అక్కడ ఉచితముగా అందించడం బాధ్యత గా స్వీకరించాలి. దీనికై ప్రభుత్వం ధనికుల పై పన్నులు విధించాలి. ధనికులు పన్ను రాయితీ లు, టాక్స్ హాలిడే లు మొదలుగా ఎన్నో లాభాలు పొందుతూనే ఉంటారు. అత్యధిక ధనవంతులకు విధించే పన్నులు చాలా సార్లు అతి తక్కువ నే చెప్పవచ్చు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ధనవంతుల పన్ను భారం కొంచెము పెంచితే ఏ

మాత్రం తప్పు లేదు. ప్రపంచంలో చాలా దేశాలు ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వ వైద్య దిశగా,అవసరం లేని పరిశోధనలను, మందులను ఇంకా సర్జరీ లను తగ్గించే దిశగా పనిచేస్తున్నాయి. మన ప్రభుత్వం కూడా ఈ విధంగా నే ప్రజోపయోగ దిశలో ఆలోచించాలి.

ఈ మార్పులు సాధించాలంటే మేము ఈ క్రింది మా డిమాండ్లను మీ ముందర ఉంచుతున్నాము.

1. వెనుక వెంటనే ప్రైవేట్ ఆసుపత్రులని జాతీయం చేయాలి. వారికి సరసమైన ధరలు చెల్లించాలి. చిన్న చిన్న క్లినిక్ లని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య సంస్థ లుగా తీర్చి దిద్దాలి.

2. ఇప్పటికీ పని చేస్తున్న ప్రాథమిక, జిల్లా మరియు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల పనితీరు పెంచాలి.
3. సరిపోయే సంఖ్యలో డాక్టర్ లను, నర్సు లను మిగతా వైద్యశాఖ బృందాన్ని అందుబాటులోకి తేవాలని. చదువు పూర్తి చేసుకున్న డాక్టర్ లకు గ్రామాల్లో, పల్లెలలోను తప్పనిసరిగా వృత్తి నిర్వహించవలసిన విధానం అమలు చేయాలి.
4. డాక్టర్ లకు, మిగతా వైద్య సిబ్బంది కి ఇచ్చే జీతాలు ఆకర్షణీయంగా ఉండాలి.
5.ప్రప్రథమంగా ప్రజలకు వారికి అందే వైద్య సహాయం పై ప్రజా తాంత్రిక అధికారము కల్పించాలి.
6. దీనికై ఆసుపత్రి యాజమాన్యం, డాక్టర్ల ప్రతినిధులు ప్రజాప్రతినిధులతో కూడిన కమిటీలు నిర్వహించి దైనందిన సమస్యలని పరిష్కరించే విధంగా నిర్దేశించాలి.
7. ప్రతి మాసము ఆసుపత్రులు ప్రజా సమావేశం లో ప్రజలకు ఉండే సమస్యలను, వారి సూచనలను సేకరించాలి. సూచనల
కోసం suggestion boxes వాడాలి. 8. ప్రతి రోగి నుండి వారి అనుభవాలను సేకరించాలి. దానికి అనుగుణంగా ఆసుపత్రుల పనితీరు లో మార్పులు చేర్పులు చేయాలి.
9. మన దేశములో వివిధమైన అల్లోపతి, హోమియోపతి, ఆయుర్వేద, యునాని మొదలైన వైద్య రంగాలు ప్రాచుర్యం లో ఉన్నాయి. వీటన్నిటిని ప్రోత్సహించే విధంగా, వాటిలో ని మంచి అంశాలన్నీ క్రోడీకరించి నాణ్యమైన వైద్యం ప్రజలకు అందేటట్లుగా మలచు కోవాలి.

ప్రభుత్వమే ప్రజలకు వైద్య సేవలు అందించాలి.
> ప్రస్తుత కరోనా వ్యాప్తి, మన దేశ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని ఎన్ని రకాలుగా
> విస్మరించిందో కళ్లకు కట్టినట్లు చూపించింది. సామాన్య పరిస్తితులలో కూడా
> ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితి ఎలా ఉండేదో మనకి సుపరిచితం. ప్రైవేటు ఆసుపత్రులకు
> వత్తాసు పలుకుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల ని పూర్తిగా నిర్వీర్యం చేయడం వలన, బీద
> ప్రజలు కూడా, దగ్గర దగ్గర 80% మంది, ఆర్థిక భారంతో తలమునకలవుతున్నా ప్రభుత్వ
> ఆసుపత్రుల ని వదలి ప్రైవేటు డాక్టర్ల దగ్గర కే వెళుతున్నారంటే పరిస్థితులు
> అర్థం చేసుకోవచ్చు. ఒకప్పటి పేరుగాంచిన పెద్ద ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య
> కళాశాలలకు అనుసంధానం గా ఉన్న వాటిల్లో కూడా సామాన్య వైద్య పరికరాలు లేక, సరైన
> మందులు లభించక రోగులని బయటికి పంపాల్సిన అగత్యం దిగ్భ్రాంతికరం.
>
> పోనీ ఈ ప్రైవేటు వైద్యశాలలలో డబ్బు పిండి మాత్రము సరైన వైద్య సేవలు